22మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

29 వాహనాల సీజ్ : ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి

వినాయక్‌నగర్, జనవరి 28: నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 22మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిని మంగళవారం నిజామాబాద్ స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జ హాన్ బేగం ఎదుట హాజరు పర్చినట్లు పేర్కొన్నారు. డిచ్‌పల్లి పీఎస్ పరిధిలో పట్టుబడిన శేఖర్‌కు మూడు రోజులు, ఐదో ఠాణా పరిధిలో పట్టుబడిన మోత్కూర్ వంశీగౌడ్, రూరల్ పరిధిలో గడ్డం శ్రీశైలం, నవీపేట్ పరిధిలో రాథోడ్‌కిరణ్‌కు రెండు రోజులు, రూరల్ పీఎస్ పరిధిలో పట్టుబడిన నవీన్, విపిన్‌కు ఒక రోజు చొప్పున జైలు శిక్ష విధించినట్లు ఏసీపీ తెలిపారు.

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్

నగరంలోని వన్, త్రీ, ఫోర్త్, ఫిఫ్త్ టౌన్ల పరిధిలో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని, వాహన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు అమర్చని 29 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహన ధ్రువ పత్రాలు వెంట ఉంచుకోవాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేయనున్నట్లు ఏసీపీ హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య

సిరికొండ, జనవరి 28: మండల కేంద్రానికి చెంది బంక మౌనిక(28) అనే వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఎస్సై ఎల్.రామ్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మౌనిక మానసిక స్థితి బాగాలేదు. దీంతో సోమవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అవుసుల తండాను సందర్శించిన ఏపీడీ

డిచ్‌పల్లి, జనవరి 28: మండలంలోని బీబీపూర్ తండా పరిధిలో ఉన్న అవుసుల తండాను ఐకేపీ ఏపీడీ రవీందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన.. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేస్తున్న గిరిజన వేషధారణకు సంబంధించిన ఆభరణాలు పరిశీలించారు. తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తుల మేళాలో సభ్యులు పాల్గొనేలా అవగాహన కల్పించామని తెలిపారు. డీపీఎం సాయిలు, ఏపీఎం గంగాధర్, సీసీలు స్వరూప, జ్యోతి, సురేశ్, ఉపేందర్, అనిల్, దివ్య, రజిత, సారిక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విజయ్ విద్యార్థుల ప్రతిభ

ఖలీల్‌వాడి, జనవరి 28: అస్మిత ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ లీగ్ పోటీలు కంఠేశ్వర్ ఉమెన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఈనెల 23 నుంచి 27 వరకు నిర్వహించారు. విజయ్ హైస్కూల్‌కు చెందిన సీహెచ్ జాహ్నవి యాదవ్, జె.మధుశ్రీ యాదవ్ పాల్గొని ప్రతిభ చూపారని పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి మంగళవారం తెలిపారు. జాహ్నవి యాదవ్ టాప్ స్కోరర్ అవార్డును గెలుచుకున్నదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత అభినందించారు.

కూలీ మృతదేహం లభ్యం

వినాయక్‌నగర్, జనవరి 28: నగరంలోని సాయినగర్ కాలనీ రోడ్డు నంబర్-1 ఏరియాలో ఓ మృతదేహాన్ని స్థానికులు మంగళవారం గమనించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు మహారాష్ట్రకు చెందిన మారుతిగా గుర్తించారు. అతడు కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడని పోలీసులు తెలిపారు. అతడి మృతికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్న పిల్లల్లో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టాలి

● జిల్లా వైద్యశాఖాధికారిణి రాజశ్రీ ● పిల్లల వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎన్టీఈపీ సిబ్బందికి ఒక రోజు శిక్షణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ఖలీల్‌వాడి, జనవరి 28: చిన్న పిల్లల్లో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టాలని జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీ అన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పిల్లల వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎన్టీఈపీ సిబ్బందికి మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్లోబల్ ఫండ్, సాథి, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణకు డీఎంహెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న పిల్లల్లో క్షయవ్యాధి గుర్తిస్తే.. వెంటనే చికిత్సను ప్రారంభించాలని, వ్యాప్తి చెందకుండా చూడాలని తెలిపారు. ప్రతి దవాఖానలో క్షయవ్యాధికి సంబంధించిన పోస్టర్లు, స్టిక్కర్లు అతికించాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న స్థానిక పీహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ రమేశ్, డాక్టర్ అంజన, డాక్టర్ రాజు, సూపరింటెండెంట్లు శ్రీనివాస్, ప్రసాద్, జిల్లా క్షయ నిర్మూలనాధికారిణి దేవి నాగేశ్వరి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ హరిప్రియ, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆజ్జ శ్రీనివాస్, పోగ్రాం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, డీఐవో డాక్టర్ అశోక్, డాక్టర్ వినీత్‌రెడ్డి, డీసీ రవి గౌడ్, టీబీ అలర్ట్ ఇండియా మేనేజర్లు హెప్పీబా ఉషారాణి, అమృత, రాజేందర్, డీహెచ్‌ఈ ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, నరేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైక్లింగ్ క్రీడల టెక్నికల్ అఫీషియల్‌గా విజయ్‌కాంత్‌రావు

కంఠేశ్వర్, జనవరి 28: ఉత్తరాఖండ్‌లో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించనున్న 38వ జాతీయ క్రీడలకు సైక్లింగ్ క్రీడా అంశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్‌కాంత్‌రావును టెక్నికల్ ఆఫీషియల్‌గా నియమిస్తూ సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ మనింధర్‌పాల్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం విజయ్‌కాంత్‌రావు రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన జాతీయ క్రీడల టెక్నికల్ ఆఫీషియల్‌గా నియామకం కావడంపై సైక్లింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.మల్లారెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవ్‌రెడ్డి, బొబ్బిలి నర్సయ్య, సైక్లింగ్ సంఘం జిల్లా అధ్యక్షుడు జీవీ కృపాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్ సుబేదార్, టి.సూర్యప్రకాశ్, పి.నర్సింగ్‌రావు, కోశాధికారి సురేందర్, సభ్యులు రాకేశ్‌కుమార్, ఆకుల నరేశ్, దుర్గా మల్లేశ్, శరత్‌కుమార్ గౌడ్, గడ్డం రవి, ఆర్. నరేశ్‌కుమార్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

జేసీఐ ఇండియా అల్యూమ్నీ క్లబ్ వైస్‌చైర్మన్‌గా విజయానంద్

విజయానంద్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఖలీల్‌వాడి, జనవరి 28: జేసీఐ ఇండియా అల్యూమ్నీ క్లబ్ జోన్-12 వైస్‌చైర్మన్‌గా నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన జేసీఐ ఇందూరు అల్యూమ్నీ క్లబ్ జోన్-12 సమావేశంలో విజయానంద్ వైస్‌చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. జోన్ చైర్మన్ డీవీఎస్సీ గుప్తా 2025 సంవత్సరానికి గానూ విజయానంద్‌తో వైస్‌చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. అల్యూమ్నీ క్లబ్‌లో తనకు స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉన్నదని ఈ సందర్భంగా విజయానంద్ పేర్కొన్నారు. జేసీఐ జోన్ అధ్యక్షుడు చతుర్వేది, వైస్‌చైర్మన్లు నవీన్ చవళ్ల, శ్రీనివాస్ ఈరబొమ్మ, సురేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యాంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్, ఇందూర్ సభ్యులు లావణ్య, పద్మ శ్రీనివాస్, ఆనంద్ సోమాని తదితరులు పాల్గొన్నారు.

దారితప్పిన వృద్ధురాలు

కుటుంబీకులకు అప్పగించిన హెడ్‌కానిస్టేబుల్

వృద్ధురాలిని కుటుంబీకులకు అప్పగిస్తున్న హెచ్‌కానిస్టేబుల్ సంజీవ్

వినాయక్‌నగర్, జనవరి 28: జిల్లాకేంద్రానికి చెందిన ఓ వృద్ధురాలు దారితప్పింది. ఆమెను ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కుటుంబీకులకు అప్పగించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని కోటగల్లీకి చెందిన 80ఏండ్ల వృద్ధురాలు మంగళవారం ఇంట్లో నుంచి బయటికి వచ్చి దారి తప్పి అర్సపల్లి చౌరస్తాకు చేరుకున్నది. ఎటూ వెళ్లాలో తెలియక రోడ్డుపై నిల్చున్న ఆమెను అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ సంజీవ్ గమనించాడు. ఆమె ఫొటోను తీసి తన మిత్రులకు షేర్ చేశాడు. వారు వృద్ధురాలు కోటగల్లీకి చెందినదిగా గుర్తించారు. వెంటనే మాజీ కార్పొరేటర్‌కు సమాచారం అందించగా.. అతడు వృద్ధురాలి కుటుంబీకులకు తెలిపాడు. వారు అర్సపల్లి చౌరస్తాకు చేరుకోగా.. హెచ్‌సీ సంజీవ్ వారితో మాట్లాడి ఆమెను అప్పగించాడు. దీంతో హెడ్‌కానిస్టేబుల్‌ను వృద్ధురాలి కుటుంబ సభ్యులతోపాటు పోలీసు అధికారులు అభినందించారు.

ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో సౌందర్య

సారంగాపూర్, జనవరి 28: తల్లిదండ్రులు ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీంతో వారి భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు. నిజామాబాద్ మండలంలోని ముబారక్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బేటీ పడావో - బేటీ బచావో కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలకు చదువు ప్రాముఖ్యత, బాల్యవివాహాలు, జెండరీ క్వాలిటీ, ఆల్ హెల్ప్‌లైన్ నంబర్లు తదితర విషయాలపై ప్రాజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీతాకుమారి, డీహెచ్‌ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు పుష్ప, ఐసీడీఎస్ సిబ్బంది బాబూరావు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టు సాధించిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ప్రేమ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్, వీడీసీ బాధ్యులు

మోస్రా (చందూర్), జనవరి 28: మోస్రా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ప్రేమ్‌కుమార్‌ను ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. ప్రేమ్‌కుమార్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించాడు. దీంతో ఆయనకు మంగళవారం వీడీసీలు సమావేశం ఏర్పాటుచేసి సన్మానించారు. గ్రామానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ బిల్లా పోతారెడ్డి, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సమగ్ర ఉద్యోగుల సంఘ బాధ్యులు

కోటగిరి, జనవరి 28: తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా 2025 క్యాలెండర్‌ను మంగళవారం కోటగిరిలో ఆవిష్కరించారు. ఉమ్మడి మండలాల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్‌రావు, శంకర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భూపేందర్, ఎంఐఎస్ ఈశ్వంత్‌రావు, సీఆర్పీలు సుధాకర్, రాజేశ్, ఖన్నా, మెసేంజర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఖేల్ ఉత్సవ్

డిచ్‌పల్లి, జనవరి 28: ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఉత్సవ్ పోటీలు ముగిశాయి. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని టీయూలోని కంప్యూటర్ సైన్స్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేతాజీ, వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంపత్, రెంజర్ల నరేశ్, శివ, అమృతాచారి, సాయికుమార్, మోహన్, సమీర్, అక్షయ్, నవీన్, అజయ్, అనిల్, నరేందర్, నాగరాజు, సచిన్, సాయిరామ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

ధర్పల్లి, జనవరి 28: గ్రామాల్లో ఉపాధిహామీ సామాజిక తనిఖీల గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు 2023-24కు సంబంధించి ఈజీఎస్ సామాజిక తనిఖీ సక్రమంగా చేపట్టేలా సహకరించాలని సూచించారు. అనంతరం గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వచ్చేనెల 3వరకు గ్రామసభలు నిర్వహించి మండల స్థాయిలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

రెంజల్, జనవరి 28: మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో గులాల్‌బేగ్‌కు మంజూరైన రూ.18,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి అందజేసినట్లు రెంజల్ విండో మాజీ చైర్మన్ సాయిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అష్టం శ్రీనివాస్, నర్సయ్య, ఖుద్దూస్, బాబూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్టీయూ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల

మోర్తాడ్, జనవరి 28: పీఆర్టీయూ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం వేల్పూర్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ దేవానందం, నరసింహరావు, ఎంఈవో రేణుక, కాంతయ్య, రాణి, విజయ్, రవీందర్, రాజేందర్‌గౌడ్, సురేశ్, దత్తప్రసాద్, చంద్రదేవ్, శ్రీనివాస్, శైలజ, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

వంటకాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్, జనవరి 28: గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ సూచించారు. మంగళవారం బోధన్ పట్టణ శివారులోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల పరిసరాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ పద్మజను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. వంటగదిని, వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. వంటలు, పాఠశాల పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.

పీఎం, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం

పీఎం మోదీ, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

మాక్లూర్, జనవరి28: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని సుభాష్ చౌక్ వద్ద మంగళవారం పీఎం మోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు ఎమ్మార్పీస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి, విశిష్ట అతిథి పద్మ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి, భాస్కర్, బాబన్న, రవి, శేఖర్, లక్ష్మణ్, సాయిలు, అంజి, రాజు, ఒడ్డెన్న, గణేశ్, రాకేశ్, విజయ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వాఖ్యలు చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలంటూ ఏఎస్సై పీరుబాయికి ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళ వారం ఫిర్యాదు చేశారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ప్రిన్స్

ఆర్మూర్‌టౌన్, జనవరి28: ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడిగా పని చేస్తున్న ప్రిన్స్ ఆసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా ఆర్మూర్ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రిన్స్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని ప్రిన్స్ మంగళవారం ఒక ప్రకనటనలో విమర్శించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★నేను అయిత శశివర్ధన్ (Aitha Shashivardhan) S/o. అయిత లచకోటి (Aitha Lachakoti) ఇ.నెం. 2-48 గ్రా॥ముచ్కూర్, మం॥ భీంగల్, ని॥ నిజామాబాద్, T.S., నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.B9825339 గలది. తేది: 25/12/2024 నాడు బైక్ మీద ముచ్కూర్ నుండి భీంగల్ వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో ఎక్కడో పడిపోయింది. దొరికినవారు ఈ నెంబర్‌కు తెలియజేయండి. 7093494771

NTZ-338460

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పసుపు బాయిలర్లు మంజూరు

సబ్సిడీపై మంజూరైన పసుపు బాయిలర్లు, పాలిష్ మిషన్లు

బాల్కొండ, జనవరి 28: జాతీయ పసుపు బోర్డు ద్వారా బాల్కొండ ఎఫ్‌పీవోకు పసుపు ఉడకబెట్టే బాయిలర్లు, పాలిశ్ చేసే మిషన్లు మంజూరైనట్లు ఎఫ్‌పీవో చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. బోర్డు ద్వారా 90 శాతం సబ్సిడీపై రెండు బాయిలర్లు, రెండు పాలిష్ మిషన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పసుపు బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్, వైస్‌చైర్మన్ చిన్నయ్య, డైరెక్టర్లు నర్సయ్య, రాజేశ్వర్, గణేశ్, సీఈవో ప్రమీల, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

డయల్ 100ను దుర్వినియోగం చేసిన వ్యక్తికి నాలుగు రోజుల జైలుశిక్ష

మోర్తాడ్(వేల్పూర్), జనవరి28: మద్యం మత్తులో డయల్ 100కు ఏడుసార్లు ఫోన్ చేసిన వ్యక్తికి కోర్టు నాలుగురోజుల జైలుశిక్ష విధించింది. వేల్పూర్ ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం ..సోమవారం రాత్రి 10.30 నుంచి అర్ధ రాత్రి ఒంటిగంట వరకు పచ్చల నడ్కుడ గ్రామానికి చెందిన పులి సచిన్ అనే వ్యక్తి మద్యం మత్తులో ఏడు సార్లు డయల్ 100కు ఫోన్ చేశాడు. తన వివరాలు చెప్పకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడు. మంగళవారం ఉదయం ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి ఆర్మూర్ కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ఎదుట హాజరు పరచగా నాలుగు రోజుల జైలుశిక్ష విధించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఉపయోగపడే డయల్ 100ను దుర్వినియోగం చేయవద్దని, అవసరాలకు మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు.

బాలుడిని పాఠశాలలో చేర్పించిన అధికారులు

ఎడపల్లి, జనవరి 28: మండల కేంద్రంలో ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాపార సముదాయాల యజమానులకు అవగాహన మంగళవారం కల్పించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని పలు వ్యాపార సముదాయ యజమానులకు సూచించారు. బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓ వీధిలో సందీప్ అనే బాలుడు తిరుగుతూ కనిపించగా బాల కార్మిక శాఖ బృందం పట్టుకుని విచారించింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిగా గుర్తించి పాఠశాల హెచ్ఎం సాయిలుకు అప్పగించారు. తిరిగి అదే తరగతిలో అడ్మిషన్ పునరుద్ధరించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వర్కర్లు ముజాహిద్, సాధన, ఎన్జీవో చరణ్‌సింగ్, పోలీస్ కానిస్టేబుల్స్ మహేశ్, శివ, కృష్ణ, రిజావన్, షీటీం సభ్యురాలు షాకద్ బేగం పాల్గొన్నారు.

రోడ్డుపక్కన చెత్త, వ్యర్థాలు లేకుండా చూడాలి

బోధన్‌లోని డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

శక్కర్‌నగర్, జనవరి 28: బోధన్ పట్టణ శివారులోని డంపింగ్ యార్డును మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. బోధన్ నుంచి ఆటోల్లో తెచ్చిన చెత్తా, చెదారాన్ని డంపింగ్ యార్డులో వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బయో మైనింగ్ యూనిట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లపక్కన చెత్తాచెదారంతో పాటు చికెన్, వ్యర్థాలు లేకుండా చూడాలని అన్నారు. రోడ్ల పక్కన వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గణేశ్, సిబ్బంది ఉన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై ఫిర్యాదు

ఎంఈవో రాజగంగారాంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్మూర్